0102

Total No. of Questions - **16**
Total No. of Printed Pages - **5**

Regd. No.

Part - II

TELUGU, Paper - I

(Second Language)

MODEL QUESTION PAPER (FOR IPE 2020-21 ONLY)

Time : **3 Hours** ***Max. Marks :*** **100**

సూచన : 1. ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.

2. ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.

I. ఈ కింది పద్యాలలో **ఒకదానికి** పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. (1×6=6)

1. ధనపతితో దరిద్రునకు ..... దానొడగూడ నేర్చునే
2. ఏమి తపంబు సేసెనొకొ ..... లెంతవారలున్
3. హర్తకుగాదు గోచర ..... మానుటొప్పగున్

II. ఈ కింది ప్రశ్నలలో **ఒకదానికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1×6=6)

1. 'విద్యాలక్ష్యం' పాఠ్యభాగ సారాంశాన్ని వివరించండి?
2. దున్న ఇద్దాసు జీవితం–తాత్త్వికతను సమగ్రంగా వివరించండి.
3. 'నా పేరు ప్రజాకోటి' కవితలో దాశరథి అందించిన సందేశాన్ని తెలియజేయండి?

III. ఈ కింది ప్రశ్నలలో **ఒకదానికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1×6=6)

1. ప్రాచీన సాహిత్యంలోని మానవతావాదాన్ని వివరించండి.
2. 'బతుకమ్మ' పండుగ వెనుక ఉన్న ఆచార సంప్రదాయాలను వివరించండి.
3. రాజాబహద్దుర్ సంఘసేవా తత్పరతను పరిచయం చేయండి.

IV. ఈ కింది ప్రశ్నలలో **రెండింటికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. (2×4=8)

1. 'గొల్ల రామవ్వ' కథ ఇతివృత్తాన్ని పరిచయం చేయండి.

Turn Over

2. స్నేహలతాదేవి ఎదుర్కొన్న సమస్యల్ని చర్చించండి.

3. స్నేహలతాదేవి ఆత్మవిశ్వాసాన్ని వివరించండి.

4. 'ఇన్సానియత్' కథలోని సందేశాన్ని చర్చించండి.

5. పాతిమా గొప్ప మనసును వివరించండి.

V. ఈ కిందివానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2×3=6)

1. అత్యుత్తమ ధనములు శస్త్రాస్త్రములు

2. గోవింద దర్శనోత్సాహియగుచు

3. గర్వము మానుటొప్పగున్

4. సోహమే తన సొమ్మయా

5. కీలువదిలిన బొమ్మవలెను నేలబడిపోతున్నది

VI. ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

1. కుచేలుడి దారిద్ర్యాన్ని వర్ణించండి.

2. సజ్జనుడి మాట తీరును తెలుపండి.

3. 'మనుషులు' ఎందుకు భ్రమల్లో మునుగుతున్నారు?

4. 'గురువుతత్త్వం' వివరించండి.

5. యుద్ధానికి సంబంధించి దాశరథి అభిప్రాయాలను తెలుపండి.

VII. ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

1. అన్నదాన ప్రాముఖ్యతను తెలుపండి?

2. బతుకమ్మను పేర్చే విధానం వర్ణించండి.

3. బతుకమ్మ పాటలోని విశేషాలు ఏమిటి?

4. "బట్ట కాల్చి మీద వేయుట" అంటే ఏమిటి?

5. 'గోలకొండ పత్రిక' అభివృద్ధికి రాజాబహద్దుర్ ఎలా తోడ్పడ్డారు?

VIII. ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

(పాఠ్యాంశ కవులు / రచయితలు)

1. నన్నయభట్టు గురించి తెలుపండి?

2. పోతన గురించి తెలుపండి.

3. ఏనుగు లక్ష్మణకవిని గురించి తెలుపండి.

4. దాశరథి కవితాసంపుటాలను తెలియజేయండి?

5. రావి ప్రేమలత రచనలను తెలుపండి.

IX. ఈ కింది వానిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానం రాయండి. (5×1=5)

(పద్యభాగం నుండి)

1. నన్నయ ఎవరి ఆస్థానకవి?

2. ద్రోణుడి మిత్రుడి పేరేమిటి?

3. సంస్కృత భాగవతాన్ని ఎవరు రచించారు?

4. కుచేలుడికి మరోపేరు ఏమిటి?

5. మనిషికి శత్రువు ఎవరు?

6. దివ్యమైన ధనం ఏది?

7. భాస్కర శతకకర్త ఎవరు?

8. తెలంగాణలో గొప్ప అచలగురువు ఎవరు?

9. కనురెప్పపాటులో పోయేది ఏమిటి?

10. కాలాన్ని కవి దేనితో పోల్చాడు?

X. ఈ కిందివానిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానం రాయండి. (5×1=5)

(గద్యభాగం నుండి)

1. ఆచార్య రవ్వా శ్రీహరి తల్లిదండ్రులెవరు?

2. సంస్కృత సాహిత్యంలో ఆది కావ్యమేది?

3. ధర్మసింధువు ఏమని ఉద్బోధిస్తుంది?

4. బతుకమ్మ పాటలోని పల్లవులు ఏవి?

5. వేముల పెరుమాళ్ళు రాసిన త్రిశతి పేరేమిటి?

6. జాతీయాలలో ఏ చరిత్ర కళ్ళకు కట్టినట్లుంటుంది?

7. సురవరం ప్రతాపరెడ్డి ఎప్పుడు జన్మించాడు?

8. బొంబాయిలో మహిళా విద్యాపీఠం ఎవరు స్థాపించారు?

Turn Over

9. 'స్త్రీల క్లబ్' భవన నిర్మాణానికి ఎవరు ఆర్థికసహాయం చేసారు?

10. 'సర్ ట్రెంచి' ఎవరు?

XI. ఈ కిందివానిలో **ఒకదానికి** సమాధానం రాయండి. (1×5=5)

1. మీ కళాశాల నుండి వెళ్ళిన విహారయాత్ర గురించి తల్లిదండ్రులకు లేఖ వ్రాయండి.
2. మీ క్షేమసమాచారాలు తెలుపుతూ మీ స్నేహితులకు లేఖ వ్రాయండి.
3. నీ యొక్క సైకిల్ దొంగిలింపబడిన విషయం గురించి పోలీసు అధికారి గారికి లేఖ వ్రాయండి.

XII. ఈ కింది పదాలలో **నాల్గింటిని** విడదీసి, సంధిపేరు, సూత్రం రాయండి. (4×3=12)

1. శాఖాగ్ర	2. అఖిలార్థి	3. నిఖిలోర్వి	4. మహోగ్ర
5. అత్యుత్తమ	6. అదెట్లు	7. భ్రమలన్ని	8. గతమంత
9. చేతులెత్తి	10. ముద్దుసేయగ		

XIII. ఈ కింది పదాలలో **నాల్గింటికి** విగ్రహవాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి. (4×2=8)

1. గురువచనం	2. ధనపతి	3. భుజబలము	4. భరతభూమి
5. పుత్రలాభం	6. కంఠమాల	7. అస్త్రశస్త్రాలు	8. అజ్ఞానం
9. ఎర్రజెండ	10. మహాశక్తి		

XIV. ఈ కింది అంశాలలో **ఒకదానిని** గురించి వ్యాసం రాయండి. (1×5=5)

1. తెలంగాణా చారిత్రక సాంస్కృతిక వైభవం
2. యువత-జీవన నైపుణ్యాలు
3. యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం

XV. ఈ కింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి. (5×1=5)

1. Imagination rules the world.
2. Language is the dress of the thought.
3. Learn as if you live forever.
4. I completed reading the book yesterday.
5. There is no substitute for hard work.

XVI. ఈ కింది వ్యాసాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5×1=5)

సాహిత్య ప్రక్రియల్లో నాటకం శక్తివంతమైన ప్రక్రియ. సంస్కృతంలో 'కావ్యేషు నాటకం రమ్యం, నాటకాంతం హి సాహిత్యం' అని నాటక ప్రాశస్త్యాన్ని పండితులు ప్రశంసించారు. కాళిదాసు వంటి మహాకవులు నాటక ప్రక్రియను దృశ్యకావ్యంగా మలచి అద్భుతమైన నాటకాలను రచించారు. ప్రాచీన సాహిత్యంలోని నాటక ప్రక్రియకంటే భిన్నంగా పాశ్చాత్య నాటకాల ప్రభావంతో ఆధునిక తెలుగునాటకం రూపుదిద్దుకుంది. 1860లో కోరాడ రామచంద్రశాస్త్రి రాసిన 'మంజరీ మధుకరీయము' మొదటి తెలుగునాటకం. సంస్కృతనాటకాలు ఐదు నుండి పది అంశాలు నిడివివుండేవి. తెలుగునాటకాలు మాత్రం మూడు, నాలుగు అంశాలుగానే ప్రదర్శితమయ్యేవి. కాలక్రమేణా నాటకం అంక విభజనను వదిలేసి కథానుగుణంగా రంగాలుగా విభజిస్తున్నారు. కాలపరిమితి గంట, రెండు గంటల మధ్య సంక్షిప్తంగా, సన్నివేశ గాఢత, సంభాషణా ప్రాధాన్యతతో నాటకాలు ప్రదర్శితమవుతుంటాయి. నాటికలు, ఏకాంకికలు నాటకశాఖకు చెందిన ఉపప్రక్రియలే.

'ఆంధ్రనాటక పితామహుడి'గా పేరుగాంచిన ధర్మవరం కృష్ణమాచార్యులు రచించిన 'విషాదసారంగధర' నాటకం పాఠ్యాంశంగాను చదువుకోవడం విశేషం. ధర్మవరం తరువాత కోలాచలం శ్రీనివాసరావు చారిత్రక, ఇతిహాస నాటకాలు రచించి 'ఆంధ్రచారిత్రక నాటక పితామహుడు'గా పేరుగాంచాడు. 'ధార్వాడ', పార్సీ నాటకసమాజాల వల్ల కూడా తెలుగు ప్రాంతంలో నాటక ప్రక్రియ ప్రాచుర్యం పొందింది. కందుకూరి వీరేశలింగం 'వ్యవహారధర్మబోధిని' నాటకం 1880 ప్రాంతంలో తన చారిత్రక బాధ్యతను నిర్వర్తిస్తూ నాటక ప్రక్రియకు వ్యాప్తిని అందించింది. తెలుగునాట అనేక నాటక సమాజాలు ఏర్పడి ప్రజలలో నాటక అభిరుచిని, చైతన్యాన్ని కలిగించాయి. గురజాడ అప్పారావు 'కన్యాశుల్కం' మొదటి వ్యవహారిక, సాంఘిక నాటకంగా సంచలనాన్ని సృష్టించింది. 1911లో చందాల కేశవదాసు రాసిన 'కనకతార' తెలంగాణ నుండి వచ్చిన తొలి నాటకంగా భావిస్తున్నారు.

ప్రశ్నలు

1. మొదటి తెలుగు నాటకం ఏది?
2. 'ఆంధ్రనాటక పితామహుడు' ఎవరు?
3. కందుకూరి రాసిన నాటకం పేరు?
4. తొలి తెలుగు వ్యవహారిక భాషా నాటకం ఏది?
5. 'కనకతార' నాటకకర్త ఎవరు?

* * * * *

0202

Total No. of Questions - **16**
Total No. of Printed Pages - **5**

Regd. No.

Part - II

TELUGU, Paper - II

(Second Language)

MODEL QUESTION PAPER (FOR IPE 2020-21 ONLY)

Time : **3 Hours** ***Max. Marks :*** **100**

సూచన : 1. ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.

2. ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.

I. క్రింది పద్యాలలో **ఒక పద్యానికి** ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి. (1 × 8 = 8)

1. డక్కెను రాజ్యమంచు నకటా! యిటు దమ్ముని భాగ మీక నీ
వెక్కటి మ్రింగఁ జూచె: దది యె ట్లఱుగున్? విను, మీను లోలతన్
గ్రక్కున నామిషంబు చవి గాలము మ్రింగిన చాడ్పు సూవె యి;
ట్లుక్కివుఁడైన నీ కొడుకు నుల్లము నున్నటు లాడఁగూడునే?'

2. ఫలములచేతఁ గొన్నిటిని; బల్లవసంతతిచేతఁ గొన్నిటిన్
సలలిత సౌఖ్యదాయియగు ఛాయనుగొన్నిటి; వేవిధాల నీ
యిలను ననేకజీవుల కహీనసుఖంబిడు వృక్ష రాజముల్
బలువడి బీకివైచితె? తుపాన! వినాశము చేసివైచితే?

3. ధరణీపాలునకున్ ధనాధిపతికిన్ దారిద్ర్య సంతాపికిన్
సరసోల్లాసికి సత్యవాదికిని సత్సంతాన సంశోభికిన్
వరుస గన్పడు నీ మహత్త్వము భళీ వర్ణింపగా శక్తులె
వ్వరు నీ కెద్ది సమానమౌను ధరణీభాగంబున శాంతిరో

II. క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1 × 6 = 6)

1. గోలకొండ కవుల ప్రతిభను వివరించండి.

2. రవ్వల పతాక కవితా సారాంశాన్ని తెలపండి.

3. 'ఆరుద్ర పురుగు' కవితా సారాంశాన్ని రాయండి.

Turn Over

III. క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1 × 6 = 6)

1. సంస్కృతి అనగానేమో విపులంగా రాయండి.
2. అరిగె రామస్వామి జీవిత విశేషాలను తెలుపండి.
3. "తెలంగాణ భాష అర్థవంతమైన భాష" చర్చించండి.

IV. క్రింది వానిలో **రెండు ప్రశ్నలకు** 15 పంక్తులలో సమాధానం రాయండి. (2 × 4 = 8)

1. 'దుష్ట పంచాయతి' నాటక ఇతివృత్తాన్ని వివరించండి.
2. అగ్గిరావు పాత్రను పరిచయం చేయండి.
3. చంద్రం పాత్రను వివరించండి.
4. వ్యవసాయం ప్రాధాన్యతను గురించి కవి అభిప్రాయాన్ని తెల్పండి.
5. రామయ్య వ్యక్తిత్వాన్ని వివరించండి.

V. క్రింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2 × 3 = 6)

1. ధర్మసుతుచందమును విదితంబు నీకు.
2. వానికింతయేల వగవదధిప.
3. తల్లిపాముల నేల ధరియింపనిచ్చు.
4. ఇంటిలో చీకటి యుండకున్నె
5. ధరణీ భాగంబున శాంతిరో

VI. క్రింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2 × 3 = 6)

1. వాన వరదకు మట్టి కొట్టుకు పోతే?
2. కర్చుకాకుండా కార్యమవుతుందా ఎక్కణ్ణయినా?
3. ఈ ఇంట్లో అంతా పెత్తనం చెలాయించే వారేనే
4. ఆసక్తంతా బస్తీమీదా – ఆశంతా ఆస్తిమీద
5. రొండు కోడెలను ఇజ్జర మజ్జర ఓటే బాత్తుర్రు

VII. క్రింది వానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. (2 × 2 = 4)

1. చేటుకాలం దాపురించినపుడు మనస్సు ఎలా ప్రవర్తిస్తుంది?
2. ఆర్యుల విషయంలో విదురుడు చెప్పిన నీతులు ఏవి?
3. బెజ్జమహాదేవి లింగమూర్తికి ఎలా ఉగ్గులు పెట్టింది?

4. సురవరం ప్రతాపరెడ్డి రచనలను తెలుపండి.

5. హరిజనుల దీనస్థితిని వివరించండి.

VIII. క్రింది వానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. (2 × 2 = 4)

1. మానవులకు భాష వల్ల కలిగిన మేలు ఏమిటి?

2. భారతదేశ రాజకీయ సమైక్యతను రాయండి.

3. రామస్వామి చేసిన సంఘసంస్కరణ ఎట్టిది?

4. బీనాదాస్ గురించి తెలుపండి.

5. "తెలంగాణ భాష" అందం ఎట్లాంటిది?

IX. క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. సౌజన్యానికి నిధి ఎవరు?

2. తిక్కన ఎవరి ఆస్థానకవి?

3. పాల్కురికి సోమన ఏ శతాబ్దం వాడు?

4. భర్గుడు అనగా ఎవరు?

5. అభ్యంజనము అనగా ఏమిటి?

6. ఉదకము అనగా ఏమిటి?

7. గోలకొండ కవులు సంచికలోని కవులెందరు?

8. నిజాముభూమి ఎవరి పద్యం?

9. కవి నరజాతిని దేనితో పోల్చాడు?

10. బుద్ధుడు ఎక్కడికి చేరుకున్నాడు?

X. క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. భాష ఏ సంస్కృతికి వచోరూపం?

2. 'వాగ్భూషణమ్ భూషణమ్' ఎవరి రచన?

3. రామస్వామి యరవాడ జైలులో ఎవరిని కలిశాడు?

4. లక్నో రెసిడెన్సీపై దాడికి పాల్పడింది ఎవరు?

5. 'విప్లవమాత' ఎవరు?

Turn Over

6. నలిమెల భాస్కర్ జన్మస్థలం ఏది?

7. 'గుండీ' అనే పదం ఎట్లా వచ్చింది?

8. పుంటికూర అంటే ఏమిటి?

9. 'జయశ్రీ' అనే సుప్రసిద్ధ పత్రికను స్థాపించింది ఎవరు?

10. తెలుగు ఏ భాషా కుటుంబానికి చెందింది?

XI. క్రింది వానిలో **ఒక దానికి** లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. (1 × 6 = 6)

1. ఉత్పలమాల
2. శార్దూలం
3. కందం
4. ఆటవెలది

XII. క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. ఛందస్సు అనగానేమి?
2. ప్రాస అనగానేమి?
3. ఉత్పలమాలలో వచ్చే గణాలు ఏమిటి?
4. చంపకమాలలో ఎన్నవ అక్షరం యతిస్థానం?
5. మత్తేభ పద్యంలో యతిస్థానం ఎన్నవ అక్షరం?
6. కందపద్యంలో వచ్చే గణాలు ఏవి?
7. ఇంద్రగణాలు ఎన్ని?
8. సూర్యగణమునకు ఒక ఉదాహరణ వ్రాయండి.
9. ఉపజాతి పద్యాల ప్రత్యేక ఏమిటి?
10. సీస పద్యానికి అనుబంధంగా ఏ పద్యాలు రావాలి?

XIII. క్రింది వానిలో **ఒక దానికి** లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. (1 × 6 = 6)

1. వృత్యనుప్రాస
2. లాటానుప్రాస
3. ఉపమాలంకారం
4. రూపకాలంకారం

XIV. క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. అలంకారాలు ఎన్ని రకాలు?
2. అర్థాలంకారాలు అనగానేమి?

3. పాపసంహరుడు హరుడు – ఇందులోని అలంకారం ఏమిటి?

4. ఉపమానం అనగానేమి?

5. ఉపమా వాచకాలను తెలపండి.

6. ఉత్ప్రేక్ష అంటే అర్థం ఏమిటి?

7. ఊహ ప్రధానంగా ఉండే అలంకారం ఏది?

8. గోరంతను కొండంతలుగా చేసి చెప్పే అలంకారం ఏది?

9. సమర్థింపు అనిపించే అలంకారం ఏది?

10. కమలాక్షు నర్చించు కరములు కరములు – ఇది ఏ అలంకారం?

XV. ఈ క్రింది విషయాన్ని $^{1}/_{3}$ వంతు సంక్షిప్తీకరించండి. (1 × 6 = 6)

ప్రకృతి శక్తుల స్వాధీనం చేసుకుని సర్వమానవాళికి సౌఖ్యం చేకూర్చాలన్న మహత్వాకాంక్షతో శాస్త్రజ్ఞులు వైజ్ఞానికాన్వేషణకూ, సాంకేతిక శాస్త్రాభివృద్ధికి మానవుడు పూనుకున్నప్పుడు మానవుని జీవితం సుఖంకరమైనది. రసవంతమైనది. దారిద్ర్యాన్ని, దుఃఖాన్ని రూపుమాపాలని, వాటి మూలాన్ని తెలుసుకోవాలని మేధావులు తపశ్చర్యకు పూనుకున్నప్పుడు నూత్న ఆర్థిక రాజకీయ సిద్ధాంతాలు మానవాళికి మార్గదర్శక సూత్రాలై పరిఢవిల్లినవి. మానవుని సౌందర్య దర్శనాకాంక్ష అతన్ని గుహల నుంచి మహలులోనికి లాగి తెచ్చినట్లే, అతనిలోని స్వరం సంగీతమైంది. అతని అనుకరణ సామర్థ్యం నృత్యమైంది. అభినయమైంది. చిత్రలేఖనమైంది. సృష్టినే తన ప్రమాణాలకు అనుగుణంగా సంస్కరించాలనుకున్నాడు మానవుడు.

XVI. (అ) క్రింద పేర్కొన్న పదాల ఆధారంగా చేసుకుని సంభాషణను రాయండి. (5 మా.)

(ఆదాయపత్రం – దరఖాస్తు – జతపరుచు – తహశీల్దార్ – ఉపకారవేతనం)

(ఆ) క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు రాయండి. (5 × 1 = 5)

1. అవ్యయానికి ఒక ఉదాహరణ ఇవ్వండి?

2. 'శ్రీజ మంచి తెలివి గల పిల్ల' వాక్యంలోని విశేషణం ఏమిటి?

3. 'ఎప్పుడు' అన్నది ఏ భాషా భాగం ?

4. నామవాచకం అంటే ఏమటి?

5. 'రాము గ్రంథాలయానికి వెళ్ళాడు' వాక్యంలోని క్రియ ఏమిటి?

0139

Total No. of Questions - **10**
Total No. of Printed Pages - **4**

Regd. No.

Part - III

TELUGU, Paper - I

(Modern Language)

MODEL QUESTION PAPER (FOR IPE 2020-21 ONLY)

Time : **3 Hours** ***Max. Marks :*** **100**

సూచన : ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.

I. (అ) ఈ క్రింది పద్యములలో **ఒకదానికి** సమగ్ర వ్యాఖ్య వ్రాయండి. 1 × 8 = 8

1. ఘనబాహాబలదుర్నివారమహిమన్ గంధర్వవీరుల్ సుయో
ధనుఁ దత్కాంతలఁ దత్సహోదరుల బంధప్రాప్తులం జేసి కై
కొని వేపోవుచు నున్న వా రదె; రిపుక్షోభంబు గావించి, నీ
యనుజవ్రాతముఁ గావవే కరుణ నిండారంగ రాజోత్తమా!

2. అమరవరేణ్య పన్పయిన, నావల యెయ్యది యైన, నిష్ట ధ
ర్మమహితుఁడైన ధర్మజుసమక్షమునం దెఱిఁగించి, యాతఁడే
క్రమమున నెద్ది సెప్పె నది గొకొని చేయుము; నీవు మత్ప్రియా
ర్థము చనుదెమ్ము నావుడును దాని కొడంబడి చిత్రసేనుఁడున్.

3. ఎన్నఁడు నిట్టి సాహసము లింక నొనర్పకు మయ్య! దుర్జనుం
డన్నున సాహసక్రియలందుఁ గడంగి నశించుఁ; గావునం
గ్రన్నన తమ్ములన్ దొరలఁ గైకొని యిమ్మలఁ బొమ్ము వీటికిన్;
సన్నుత? దీని కొండొకవిషాదముఁ బొందకుమీ మనంబునన్?

(ఆ) ఈ క్రింది పద్యములలో **ఒకదానిని** పాదభంగం లేకుండా పూరించండి. 1 × 4 = 4

1. బలియుండా ..... వారుద్ధత క్రోధులై.

2. గురుపద సద్మసద్మ ..... బసవా బసవా వృషాధిపా.

3. మాయాసంగర ..... కౌరవ్యసైన్యంబునన్.

Turn Over

II. ఈ క్రింది వానిలో **మూడింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి. 3 × 4 = 12

1. కరుణ సేయ నీకుం దగదే!
2. యిరవుగ సరిగావు దీనికే ధర్మముల్
3. అన్యులెందు నెవ్వరైనను భయమేమి మాకు?
4. నన్ను బనిచిన వచ్చితి బార్థ! వినవె
5. దీని కొండకవిషాదము బందకుమీ మనంబునన్
6. ఏ దిక్కున త్యాగం ఏ దిక్కున రాగం దాక్కుని సెలవేస్తాయో.
7. బరువుగా బరువుగా నడుస్తున్నాడు బానిసీడు.
8. జీవనం ప్రసాదించే సుభిక్షకాలం ఇంకా రాలేదు.

III. ఈ క్రింది వానిలో **ఒకదానికి** 25 పంక్తులలో సమాధానం వ్రాయండి. 1 × 8 = 8

1. ఘోషయాత్ర వృత్తాంతాన్ని వివరించండి.
2. పాల్కురికి సోమన భక్తి తత్పరతను తెలుపండి.
3. దాశరథి కవితా ప్రాశస్త్యాన్ని తెలుపండి.
4. ఘోషయాత్ర పాఠం ద్వారా విద్యార్థిగా నీవు గ్రహించిన విషయాలను చర్చించండి.

IV. ఈ క్రింది వానిలో **రెండింటికి** 5-6 పంక్తులలో సంగ్రహ సమాధానము వ్రాయండి. 2 × 4 = 8

1. ధర్మరాజు దుర్యోధనునికి చెప్పిన హితోపదేశం ఏమిటి ?
2. చిత్రసేనుడికి, అర్జునుడికి మధ్య జరిగిన సంభాషణ వివరించండి.
3. ఎఱ్ఱన కవితారీతులను వివరించండి.
4. దాశరథి పరిచయాన్ని రాయండి.
5. దాశరథి పేర్కొన్న వైజ్ఞానిక అంశాలను తెలుపండి.

V. క్రింది వానిలో **ఒకదానికి** 25 పంక్తులలో సమాధానము వ్రాయండి. 1 × 8 = 8

1. వీర రాజమ్మ - వీరవనిత ఎట్లా అయ్యిందో తెలుపండి.
2. సదాశివరెడ్డి పౌరుషాన్ని వివరించండి.

3. పోతన పాండిత్యప్రకర్షను వివరించండి.

4. వెట్టిచాకిరి నుండి కడపురం ఏ విధంగా విముక్తిపొందిందో తెలుపండి.

VI. ఈ క్రింది వానిలో **రెండింటికి** 5-6 పంక్తులలో సంగ్రహ సమాధానము వ్రాయండి. 2 × 4 = 8

1. వీరగాథలు అంటే ఏమిటి ?

2. కపిలవాయి లింగమూర్తి రచనలు పేర్కొనండి.

3. చినవెంకటరామారావు జీవిత విశేషాలు తెలుపండి.

4. సర్వయ్యను పంతులు ఎట్లా హింసించాడు?

5. పాపారావు దొర కచ్చడంలో ఎట్లా ఉన్నాడు?

VII. ఈ క్రింది వానిలో **రెండింటికి** 20 పంక్తులలో సమాధానము వ్రాయండి. 2 × 6 = 12

1. కవిని నిర్వచించుము.

2. కావ్య నిర్వచనాలు వ్రాయుము.

3. కావ్య భేదాలను వివరింపుము.

4. కావ్య ప్రయోజనాలు వ్రాయుము.

5. కావ్య హేతువులను పేర్కొనుము.

VIII. ఈ క్రింది వానిలో **రెండింటికి** 20 పంక్తులలో సమాధానము వ్రాయండి. 2 × 6 = 12

1. విమర్శ అనగానేమి?

2. విమర్శకుని లక్షణాలను తెలుపుము.

3. విమర్శ ప్రయోజనాలను వివరింపుము.

4. విమర్శ లక్షణాలను తెలుపుము.

5. విమర్శ భేదాలను వివరించండి.

IX. (అ) ఈ కింది వానిలో **ఒకదానికి** లక్ష్య, లక్షణ సమన్వయం చేయండి. 1 × 5 = 5

1. ఛేకానుప్రాస
2. యమకం
3. రూపకాలంకారం
4. శ్లేషాలంకారం

(ఆ) ఈ కింది ఉదాహరణ ఏ అలంకారమో గుర్తించి, లక్షణ సమన్వయం చేయండి. $1 \times 5 = 5$

1. రాజు కువలయానందకరుడు

X. (అ) ఈ కింది వానిలో **ఒకదానికి** లక్ష్య, లక్షణ సమన్వయం చేయండి. $1 \times 5 = 5$

1. ఉత్పలమాల
2. చంపకమాల
3. కందం
4. తేటగీతి

(ఆ) ఈ కింది పద్యపాదమునకు గణ విభజన చేసి, యతిప్రాసలను గుర్తించి, ఏ పద్యపాదమో తెలుపుము. $1 \times 5 = 5$

1. అగ్రజ వాక్యముల్ దలచి యర్జునుఁ డప్పుడు వారితోడ

* * * * *

0239

Total No. of Questions - **8**
Total No. of Printed Pages - **3**

Regd. No.

Part - III

TELUGU, Paper - II

(Modern Language)

MODEL QUESTION PAPER (FOR IPE 2020-21 ONLY)

Time : **3 Hours** ***Max. Marks :*** **100**

సూచన : ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.

I. ఈ క్రింది వానిలో **మూడింటికి** 20 పంక్తులలో వ్యాసరూప సమాధానాలు రాయండి. 3×6=18

1. ప్రవరుని సౌశీల్యాన్ని మనుచరిత్రలో పెద్దన తీర్చిదిద్దిన వైనాన్ని పరిశీలించండి.
2. పరశురామపంతుల లింగమూర్తి సుస్థితప్రజ్ఞుని లక్షణాలను గురించి వివరించిన తీరు తెలపండి.
3. "ఉపాధ్యాయుని జీవితం ఆదర్శం" – వివరించండి.
4. జ్ఞానరంగాన్ని ఉపాధ్యాయుడు ఎట్లా అభివృద్ధిపరుస్తాడో తెలుపండి.
5. 'నాకో సుదీర్ఘ రాత్రిని ప్రసాదించు' అని కవి మజర్ మెహది ఎందుకు కోరుకున్నాడో వివరించండి.
6. కల ఔన్నత్యాన్ని వివరించిన మజర్ మెహది కవితా ప్రతిభను విశ్లేషించండి.

II. ఈ క్రింది వానిలో **రెండింటికి** సంగ్రహరూప సమాధానాలు రాయండి. 2 × 4 = 8

1. సిద్ధుని రూపు రేఖా విలాసాలను వివరించండి.
2. ఆత్మావలోకనం ఎటువంటిది?
3. నీలా జంగయ్య రచనలను తెలుపండి.
4. ఉపాధ్యాయుడు విశ్వోకారి ఎట్లా అయినాడు?
5. 'కాంక్ష' కవితలోని కవి ఆశను, ఆశయాలను వివరించండి.

III. ఈ క్రింది వానిలో **మూడింటిని** సందర్భసహితంగా వ్యాఖ్యానించండి. 3 × 4 = 12

1. మహికంఠహార తరళస్ఫూర్తిన్ విడంబింపుచున్
2. ఇష్ట మృష్టాన్న కలన సంతుష్టజేసి

Turn Over

3. భూసురోత్తమ! గార్హస్థ్యమునకు సరియె

4. యోగనిద్రా సమేతుడై యుండుననఘ

5. విమల విజ్ఞాన కాంతులు వెల్లి విరియ.

6. స్వప్నంతోపాటు ప్రయాణిస్తున్నా.

IV. ఈ క్రింది వానిలో **రెండింటికి** 20 పంక్తులలో వ్యాసరూప సమాధానాలు రాయండి. 2×6=12

1. ప్రజల మనిషి నవలలో సంఘర్షణ ఎట్లా శిల్పమైందో రాయండి.

2. ప్రజల మనిషి నవల ఔన్నత్యాన్ని రచయిత ఎట్లా వివరించాడో తెలుపండి.

3. మీ పాఠ్యభాగ మాధారంగా కాళోజీ కవితా వైశిష్ట్యాన్ని వివరించండి.

4. శ్రమజీవులు తమ పనులకు పాటలను ఆలంబనగా ఎలా స్వీకరిస్తారో తెలుపండి.

5. లింగారెడ్డి సేకరించిన గేయాల్లో వ్యవసాయ ప్రాముఖ్యతను తెలుపండి.

V. క్రింది వానిలో **మూడింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. 3 × 4 = 12

1. ప్రజల మనిషి నవలలో ప్రధానాంశం ఏమిటి?

2. కంఠీరవం పాత్ర స్వభావం ఏమిటి?

3. కాళోజీ కావ్య నిర్మాణానికి సామగ్రి ఏమిటి?

4. గోపు లింగారెడ్డి గురించి రాయండి.

5. వ్యవసాయ కూలీలు జీవయాత్ర ఎలా కొనసాగిస్తారు?

6. రైతులు ప్రకృతినెలా పూజిస్తారు?

VI. ఈ క్రింది వానిలో **రెండింటికి** 20 పంక్తులలో వ్యాసరూప సమాధానమును రాయండి. 2×6=12

1. తెలుగులో అన్యదేశాలు

2. ద్రావిడ భాష – తెలుగు

3. ద్రావిడ భాష – తమిళం

4. ఆంధ్రము–తెనుగు–తెలుగు పదాల వ్యాప్తి

5. తెలుగు వాక్యం ఎన్ని రకాలు? వివరించండి.

VII. ఈ క్రింది వ్యాకరణ సూత్రములో **రెండింటిని** విశదీకరించుము. 2 × 5 = 10

1. 'స'కారంబు ద్రుతంబు

2. దీర్ఘము మీద సాధ్యపూర్ణము లేదు

3. సంస్కృత ప్రాకృత తుల్యంబగు భాష తత్సమంబు

4. లక్షణ విరుద్ధంబగు భాష గ్రామ్యంబు

5. ఆర్య వ్యవహారంబుల దృష్టంబు గ్రాహ్యంబు

VIII. ఈ క్రింది వానిలో **మూడింటికి** 20 పంక్తులలో వ్యాసరూప సమాధానాలు రాయండి.

$2 \times 8 = 16$

1. మీరా సాహెబ్ వ్యక్తిత్వాన్ని వ్రాయండి.

2. 'నిజమైన మనుషులు' పాఠం ద్వారా నీవు గ్రహించిన నీతి ఏమిటి?

3. భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకోవాలని ఎందుకు అనుకుంటారు?

4. ముమూర్షువులు అనే పాఠం ద్వారా యువతరానికి ప్రబోధించే సామాజిక బాధ్యత ఏమిటి?

5. 'ఒక ఆత్మకథ'లో కథానాయకుడు ఎదుర్కొన్న ఇబ్బందులను వివరింపుము.